రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

## ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్.. నగదు సీజ్



**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి నగదు సీజ్ చేసినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఐడబ్ల్యూఎస్‌కాలనీలో మంగళవారం అర్థరాత్రి పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి తనిఖీ చేశారు. ఏడుగురు వ్యక్తులు ఒక ఇంట్లో కూర్చొని పందెంలో నగదు పెట్టి మూడు ముక్కలాట (టీన్‌పత్తి) పేకాట ఆడుతున్నారని గుర్తించారు. పేకాట ఆడుతున్న పి.రాజు, ఎ.రాంబాబు, ఎ.సుధాకర్, ఎ.బాబు, ఎస్.యశ్వంత్, ఎం.ఆదినారాయణ, ఎస్.మోహన్‌లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.1,69,000ల నగదు, మొబైల్‌ఫోన్స్, ప్లేయింగ్‌కార్డులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈమేరకు ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**మేడ్చల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 2వ వేతన సవరణను వెంటనే అమలు చేయాలని ఏసురత్నం డిమాండ్ చేశారు. అదే విధంగా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు రాష్ట్ర ప్రభుత్వమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి రమేష్, కిరణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి**

**24 నుంచి శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**

**జాతర ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో సమీక్ష**




మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి,పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు, అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించటానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, సామాన్యులకు దర్శనం కల్పించటంలో ఇబ్బందులు కలుగకుండ చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో ఏర్పాటు చేసిన కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనిలో ప్రభుత్వ ఛీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్‌లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగ రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ డాక్టర్ పి. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 26న మహాశివరాత్రిని పురస్కరించుకుని దైవదర్శనం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 24వ తేదీ నుంచి మార్చి 1వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు సుమారు 6నుంచి 7లక్షల మంది భక్తులు రావచ్చని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు అవసరమైన నిధులను సిఎంతో మాట్లాడి తప్పకుండ అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రతి ఏటా కీసరగుట్ట బ్రహ్మోత్స వాలను ఘనంగా, వైభవంగా జరుపుకుంటామన్నారు. ఈ సారి కూడ బ్రహ్మోత్సవాలను ఘనంగ జరుపుకు నేలా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాల న్నారు. అన్ని రకాల సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. దైవదర్శనంకు ఏర్పాటు చేసే 6క్యూలైన్లలో మూడు క్యూలైన్లను సామాన్య భక్తులకు ఏర్పాటు చేసి వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చూడాలని ఆలయ అధికారులను ఆదేశించారు. శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లను ఆన్‌లైన్‌లో కూడ అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు త్రాగునీరు, నిత్యావసరాలు కావలసిన నీటిని సరఫరా చేయాలని మిషన్‌భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్త, విజయేందర్‌రెడ్డి, డిసిపి పద్మజా, డిఆర్‌ఓ హరిప్రియ, కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, వివిధ శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూమిలో దర్జాగా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**శంషాబాద్. ఫిబ్రవరి 5. ప్రభాతవార్త** శంషాబాద్ మండలంలోని రాయన్నగూడలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. ఇది ప్రభుత్వ భూమి అని అధికారులు బోర్డు ఏర్పాటు చేసిన చోటనే అక్రమ నిర్మాణాలు చేపట్టి అధికారులకు అక్రమార్కులు సవాలు విసురుతున్నారు. శంషాబాద్ లో భూముల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతుండడంతో ఎక్కడ ప్రభుత్వ భూమి కనిపించిన అక్రమార్కులు దాన్ని ఏదో ఒక రూపంలో ఆక్రమించుకోవడానికి కుట్రలు పన్నుతున్నారు. రాయన్న గూడెం నుండి నానాజీపూర్ వెళ్లే దారిలో ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమార్కులు నిర్మాణాలను చేపట్టారు. గ్రామస్తులు శంషాబాద్ తాసిల్దార్ తో పాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన అక్రమార్కులు ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విను అధికారుల తీరుపై సర్వాత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ కట్టడాలపై చర్య తీసుకుని వాటిని కూల్చివేయని పక్షంలో తాసిల్దార్ కార్యాలయాన్ని మోటాడిస్తామని హెచ్చరించారు.

## బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్‌తోనే న్యాయం

**రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధారాసింగ్**



సిఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్, పిబ్రవరి 5, ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్‌పార్టీతోనే న్యాయం చేకూరుతుందని రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధారాసింగ్ అన్నారు. బీసీ కులగణన, ఎస్‌సి వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడులేని విధంగా బీసీ కులగణన, ఎస్‌సీ వర్గీకరణకు ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కులగణన, ఎస్‌సీ వర్గీకరణను చేయడంతో అన్ని వర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగిందని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మైనార్టీసెల్ కన్వీనర్ యండి, రియాజ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, మండల అధ్యక్షులు కొండపురం గోపాల్, యూత్ అధ్యక్షులు బోయిని మహేష్, గ్రామ కమిటి అధ్యక్షులు డివై నర్సిములు, నాయకులు ఉప్పరి మల్లేశం, కో ఆప్షన్ సభ్యులు నసీర్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, షబ్బీర్, శేఖర్, కోళ్ళ పెంటప్ప, ఇక్బాల్, ఫయాజ్, అంజయ్య, రాజు, సాయిబాబా, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్ భూసేకరణకు సర్వే

**దుద్యాల్,ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** మండలంలో ఇండస్ట్రియల్ క్యారీడార్ కోసం భూసేకరణకు సంబంధించి శుక్రవారం నుండి లగచర్ల గ్రామంలో సర్వే నిర్వహించ ఎన్నట్లు ఎమ్మార్వో కిషన్ నాయక్ తెలిపారు. లగచర్ల శివారులోని 102, 117, 120, 121 సర్వేనెంబర్లకు సంబంధించిన అసైన్డ్ పట్టా భూముల సర్వే నిర్వహిస్తామన్నారు. సంబంధిత సర్వే నంబర్లలోని రైతులు అందుబాటులో ఉండి హద్దులు చూపించాలన్నారు. తమ హద్దులు చూపించి సర్వేలో పాల్గొనే రెవె న్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వ్యవసాయ నల్ల చట్టాలను రద్దుచేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె.జగన్**




ధర్నా చేస్తున్న నాయకులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** వ్యవసాయ నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె.జగన్ డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తూ పార్లమెంట్ సమావేశాలలో ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంపద ఉత్పత్తిలో కీలకమైన శ్రమజీవులను పట్టించుకోకుండా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ధనవంతులకు, కార్పొరేట్ దోపిడి దారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం బాధాకరమన్నారు. దేశ వ్యాప్తంగా పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డాల దగ్గర మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఇంటిపన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ప్రజలు తమ ఇంటిపన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఇంటిపను ్నలు, నీటిబిల్లులు, ట్రేడ్‌లైసెన్స్‌ల ఫీజులు సకాలంలో చెలి ్లంచాలని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. బకాయి పన్నులు చెల్లించకుంటే మున్సిపల్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

# త్యాగానికి మరోపేరు మాదిగలు

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



దండోరా డప్పు వాయిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5 :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసే విషయంలో తమ ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఎసీన సెల్ విభాగాల అధ్యక్షుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున దళితులు దండోరా డప్పుల మోత, పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆరు మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులతో, తదితర నాయకులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణపైతీర్పు వచ్చిన రోజు ఎస్సీ వర్గీకరణ అమలుకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించామన్నారు. ఆ దిశగా డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ వేయడం, ఆ నివేదికను ఆమోదించడం ద్వారా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం తరుపున సీఎం ప్రకటన చేయడం భావితరాలకు ఎల్లప్పటికీ గుర్తుండిపోతుందని ఎమ్మెల్యే శంకర్ అభివర్ణించారు. షమీమ్ అక్తర్ కమిషన్ నాలుగు సిఫారసులు చేయగా అందులో మూడింటిని ఆమోదించామన్నారు. ఎస్సీల్లోని 59 కులాలను మూడు గ్రూపులుగా విభజించాలన్న సిఫారసునూ తెలంగాణ శాసనసభ ఆమోదించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మాదిగలు మంచివారని, వారి త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. గత 30ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణ మాదిగ నేతృత్వంతో పాటు మరెందరో దళిత నాయకులు స్వచ్ఛందంగా ఏబీసీడీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు బాదేపల్లి సిద్ధార్థ మాట్లాడుతూ మాదిగల కల సాకారం అయ్యిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు మాదిగ సమాజం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కర్రోళ్ల సురేందర్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తొమ్మిది కోట్లకు పైగా ఎస్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు ప్రత్యేకంగా మంజూరు చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. నాగిసాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులు మాదిగలకు మండలానికి రెండు కోట్ల 13 లక్షల రూపాయల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

**క్యాంపు కార్యాలయంలో సంబరాలు**

షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దళిత విభాగం నాయకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సంబరాలు జరిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాకతో దండోరా డప్పులతో, పూలతో స్వాగతం పలికారు. వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తూ శాసనసభ ఆమోదం తెలపడం చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఎస్సీ సెల్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ తాలుకా నాయకులు బాదేపల్లి సిద్ధార్థ, కొమ్ముకృష్ణ, కర్రోళ్ల సురేందర్, జాంగారి రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు మాజీ సర్పంచులు జనిగె జగన్, ఎస్సీ మండల అధ్యక్షుడు నాగి సాయిలు, బొరిగె నరేందర్, నాగిళ్ల భాస్కర్, అంతయ్య, జక్కని రవి, సింగపాగ జంగయ్య, చిన్నంతగారి మల్లేష్, జాంగారి జంగయ్య, గ్యార సురేష్, రవి, చెన్నగళ్ల భాస్కరన, భీమ్‌రాజు, చిన్నంతగారి ప్రభు, భీమయ్య, గునుగుర్తి రాజశేఖరన, దుర్గని శ్రీను, మాస్టర్ ఆంజనేయులు, మైలారం విశాలం, వెంకటేష్, సింగపాగ రవి, నోకియా, బాలరాజు, సుధాకర్, ప్రవీణ్, చెన్నిగారి వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇళ్లు మంజూరు : అదనపు కలెక్టర్



వీడియోకాన్ఫరెన్సును వీక్షిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. బుధవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విధి విధానాలపై హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం, చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్‌తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్‌లు, హౌసింగ్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ లకు పలు సూచనలు సలహాలు చేశారు. హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం వికారాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలనలో భాగంగా 2,57,664 ఇండ్ల కొరకు దరఖాస్తులు వచ్చాయని, 2,46,479 దరాఖాస్తులను పరిశీలనాకై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. సర్వే పనులు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే తిరిగి పరిశీలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పిడి ఎ.కృష్ణయ్య, డిఈ, ఏఈ లు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం మహిళలు ఆందోళన



శ్రీరంగవరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కాలి బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న కుమ్మరిగడ్డ గ్రామ మహిళలు

**మేడ్చల్, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త :** నీటి సమస్యను పరిష్కరించాలని కోరిన తమ బాద పట్టించుకోవడం లేదని కుమ్మరిగడ్డ గ్రామ మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కాలి బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన కుమ్మరిగడ్డ మహిళలు బుధవారం కాలి బిందెలతో వచ్చి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు బైటాయించారు. తమకు రెండు నెలలుగా నీరు రావడంలేదని, నీటి కోసం ఎంతో కష్టపడుతున్నామని ఈ సందర్భంగా మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి చెప్పినా తమ గోడును పట్టించుకునే వారు లేక కాలి బిందెలతో వచ్చి ఇక్కడ కూర్చున్నామని, నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని గోడును వెళ్లడించారు. ఎప్పుడో ఒకసారి పగటి పూట ఎవరు లేని సమయంలో ట్యాంకర్ ద్వారా నీరు అందిస్తే ఎట్లా అని పలువురు మహిళలు ప్రశ్నించారు. తాము కూడ అందరిలాగె మనుషులమని, తమ బాధను గుర్తించి వెంటనే నీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వ ఆమోదం హర్షణీయం కనకం మొగులయ్య,ఆంజనేయులు

**కుల్కచర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ పార్టీ తన మాటలు నిలబెట్టుకుందని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగలయ్య, ఏఎంసి చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా అంబేద్కర్ కు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పక నెరవేర్చే ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమని వారు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం త ం రాష్ట్ర ప్రభుత్వంతోనూ మంతనాలు జరిపి తన పోరాటానికి అర్థం తీసుకోవచ్చారని వారు తెలిపారు. ఈ వర్గీకరణ ద్వారా మాదిగలలోని అన్ని ఉపకులాలకు న్యాయం జరుగుతుందని అందరికీ సమాన విద్యా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని నిపుణులు సూచించారని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన యువకులు డబ్బులతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మందకృష్ణ మాదిగకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ మాదిగ, పిఎసిఎస్ డైరెక్టర్ నాగన్న ఎల్లయ్య మరియు పలు గ్రామాల ంంచి వచ్చిన యువకులు అభిమా ంలు పాల్గొన్నారు.

# యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

**అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు యాదయ్య యాదవ్**



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న జిల్లా నాయకులు

**కొడంగల్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త** జనాభాలో అధిక శాతం కలిగి ఉన్న యాదవులు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో రాణించేందుకు సమిష్టిగా కృషి చేయాలని యాదవ మహాసభ జిల్లా అద్యక్షులు జింకల యాదయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టనంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు దాసప్పయాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ కొడంగల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవుల సమస్యల సాధనకు యాదవ మహాసభ ఎల్లప్పుడు అండగా ఉంటుందని,ఎక్కడ యాదవులకు ఏ సమస్య ఎర్పడినా సమిష్టిగా పరిష్కరించేందుకు ముందుంటామన్నారు. కొడంగల్ నియో జవర్గంలో అధిక శాతం ఓటర్లలో రెండవ స్థానంలో ఉన్న యాదవులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచ్ స్థానాల్లో పోటీతో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.అనంతరం యాదవ మహసభ కొడంగల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అద్యక్షులుగా ర్యాలపేట మోహన్‌రావు,అద్యక్షులుగా బత్తుల నర్సిములు యాదవ్,ఉపాధ్యక్షులుగా గొల్ల మొగులప్పయాదవ్,గొల్ల అంజనేయులు యాదవ్,గొల్ల వెంకట్రాములు యాదవ్,ప్రధాన కార్యదర్శిగా నాయికోటి నర్సిములు యాదవ్, కార్యదర్శులుగా గొల్ల మోహన్‌యాదవ్,బుడ్డం అంజనేయులు యాదవ్,గొల్ల చందుయాదవ్, నందిపాడ్ అంజిలయ్యమాదవ్,సలహదారులుగా ఎం. కృష్ణ యాదవ్, ఆశప్పయాదవ్,డాక్టర్ రవీంద్రయాదవ్,బత్తుల మల్లయ్య యాదవ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు అంజనేయులు యాదవ్,మన్నె బస్వరాజ్‌యాదవ్,పటేల్ యాదగిరి యాదవ్,దిడ్డి వెంకటేష్‌యాదవ్,పుర్ర రాఘవేందర్‌యాదవ్, రామకృష్ణ యాదవ్ ,గోపాల్‌యాదవ్,రఘుయాదవ్,పకీరప్ప యాదవ్,టీ, భీమయ్య యాదవ్, నారాయణరావు యాదవ్,నర్సిములు యాదవ్,శ్రీమన్‌రావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయంకోసమే మాదిగ రిజర్వేషన్

**జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు కడుమూరు ఆనందం**



**పూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** సామాజిక న్యాయంకోసమే మాదిగ రిజర్వేషన్‌అని కాంగ్రెస్‌పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవనోనిగూడెం వెంకటయ్యలు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం రాష్ట్రకేబినెట్‌లో సిఎం రేవంత్‌రెడ్డి ఎస్‌సి రిజర్వేషన్‌ను ఏబిడిడిలుగా వర్గీకరించి మాదిగ సామాజికవర్గానికి సముచిత స్థానం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత కార్యక్రమంలో భాగంగా బుధవారం పూడూరు మండల పరిధిలోని మన్నేగూడ చౌరస్తాలో ఎస్‌సిమాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకుల అధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్,సిఎం రేవంత్‌రెడ్డి, మాదిగ రిజర్వేషన్ పోరాట యోధుడు మందకృష్ణమాదిగలతో కూడిన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ రిజర్వేషన్‌కోసం నిర్విరామంగా పోరాటం చేసి సాధించిన మందకృష్ణ మాదిగ కృషి అభినందనీయమని కొనియాడారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధానకార్యదర్శి పెంటయ్య,ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్,కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ మొగులయ్య,మాజీ సర్పంచ్ జుబ్బు రాములు,మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు అజీంపటేల్,శకీల్,బాలమణి,మాదిగ దండోరా నాయకులు సిహెచ్ నర్సింహ్మా,అనంతయ్య,రమేష్,ముక్కంటి పలు గ్రామాల ఎస్‌సి మాదిగ సమాజికవర్గం నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన మహేశ్వర్ రెడ్డి


సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోయిన్‌పల్లి పెద్ద తోకట్టకు చెందిన అనసూయ, ఉమా నగర్‌కు చెందిన ఎండి. అఫ్సర్, పెన్షన్‌లైన్‌కు చెందిన రఫీక్ బేగం అనే ముగ్గురు అనారోగ్యంతో బాధపడుతున్నారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సి. హెచ్. మల్లారెడ్డి కోటా ద్వారా మంజూరైన సిఎం.ఆర్. ఎఫ్. చెక్కులను బుధవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా మంజూరైన సిఎం.ఆర్.ఎఫ్.చెక్కులను అందజేశారు.

## వికలాంగులను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

-డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డీఫ్ జాతీయ కన్వీనర్ కన్వీనర్ ప్రసాద్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు చోటు లేకుండా చేసే బడ్జెట్ ఉందని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డీఫ్(డిఎస్‌డి) జాతీయ కన్వీనర్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం డిఎస్‌డి కేంద్ర కార్యాలయంలో కో కన్వీనర్లు వి.భారతి, వెంకటేష్ గౌడ్‌తో కలిసి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాల నుంచి రూ.300 రూపాయలుగా పింఛన్ వస్తున్న దానిలో రూపాయి కూడా పెరగకపోవడంతో వికలాంగుల సమస్యలను మరోసారి విస్మరించినట్టుగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలనే ఢిల్లీలో వికలాంగుల సంక్షేమం జాతీయ అధికారిని కలిసి వికలాంగుల సమస్యలను వారికి దృష్టికి తీసుకువెళ్లినా కూడా మార్పు రాకపోవడాన్ని చూస్తే కేంద్ర ప్రభుత్వంపై వికలాంగుల సమస్యల పైన జాతీయస్థాయిలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు వెల్లడించారు. వికలాంగుల సమస్యలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వంపై మరో ఉద్యమం త్వరలోనే ఉంటుందని, ఉద్యమ కార్యచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. త్వరలో జరిగే వివిధ ఎన్నికల్లో తమ ఓటు హక్కుతో ప్రభుత్వాలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఏళ్ల తరబడి జాతీయస్థాయిలో వికలాంగుల సమస్యల పై చిత్తశుద్ధి లేదని కేంద్ర ప్రభుత్వం తీరు మరోసారి బయటపడిందని అన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

-కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


భరత్‌గౌడ్‌ను సత్కరిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి


**చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** నగరంలో బిజెపి మరింత బలోపేతం కోసం కార్యకర్త, నాయకులు పనిచేయాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం బిజెపి బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడిగా ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెవైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు గుండగౌని భరత్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని భరత్‌గౌడ్ కలిసారు. అనంతరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా పూర్వ అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, బిజెపి రాష్ట్ర నేత కిరణ్‌కుమార్, గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్‌గౌడ్ మాట్లాడుతూ ఈ పదవి తనపై మరింత బాధ్యత పెంచిందని, పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపు లభించిందన్నారు. తనకు పదవి కల్పించినందుకు కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ ఇంచార్జ్ బన్సాల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏకసభ్య కమిషన్ నివేదిక అభినందనీయం

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నివేదిక సమర్పించటం అభినందనీయమని బిహెచ్‌ఈఎల్ తెలంగాణ షెడ్యూల్డ్ కాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ అన్నారు. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేసి పోరాట ఫలితమేనని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏకసభ్య కమిషన్ నివేదిక ఇవ్వడంపై భెల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. ఏకసభ్య కమిషన్ నివేదికతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుకూలంగా వర్గీకరణకు సానుకూలంగా స్పందించి ప్రకటన చేయటం శుభపరిణామమన్నారు. ప్రభుత్వం చేసిన వర్గీకరణ కేటగిరిలు ఏబీసీ అందులో చేర్చిన కులాల విధానం న్యాయంగా జరగలేదన్నారు. జనాభా ప్రాతిపదికన చూసినా, వెనుకబాటుతనం కోణంలో చూసినా బీ కేటగిరిలో 11శాతం ఇవ్వాల్సి ఉండగా 9శాతమే ప్రకటించటం సరైనది కాదన్నారు, ఏ కేటగిరిలో అత్యంత వెనుకబాటు తరగతికి చెందిన వారు ఉండాల్సి ఉండగా ఏ కేటగిరలో కొన్ని అభివృద్ధి చెందిన కులాలను చేర్చటం బాధాకరమన్నారు. తక్షణమే ఏ కేటగిరిలో అత్యంత వెనుకబాటుకు గురైన వారికి మాత్రమే ప్రాధాన్యతగా చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 15లక్షల జనాభా ఉన్న సి కేటగిరికి 5శాతం కల్పించినప్పుడు 32లక్షలు కలిగి ఉన్న బి కేటగిరికి 11శాతం ఇవ్వాల్సిందేనని సురేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మరోసారి ఏబీసీ కేటగిరిలను పరిశీలించి న్యాయంగా సవరణ చేయాలని కోరారు.

## ఎస్‌పిడిసిఎల్ సిఎండిని కలిసిన రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు


ఎస్‌పిడిసిఎల్ సిఎండి మహ్మద్ ముషారఫ్ ఫారుఖీని కలిసిన అసోసియేషన్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మాజీద్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**

రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ఎసదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మహ్మద్ ముషారఫ్ ఫారుఖీను కలిశారు. ఈసందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతనసంవత్సర డైరీని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మాజీద్ నేతృత్వంలో ప్రతినిధులు శ్రీను నాయక్, తరుణ్ , ఆసిఫ్, శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి అందించారు. అసోసియేషన్‌కు సంబంధించి, విద్యుత్తు కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై కాంగ్రెస్ సర్కార్ మాట నిలబెట్టుకుంది : జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన (సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే 2024) సర్వేకు, జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ నివేదికలోని కీలకమైన మూడు ఆంశాలకు మంత్రి మండలిలో ఆమోదించి, శాసనసభలో ప్రకటన చేసిన నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి చందానగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజాపాలనకు నిజమైన నిదర్శనం, ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందనడానికి తార్కానమే ఎస్సీ వర్గీకరణయని అన్నారు. బడుగు, బలహీనవర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ అధికారంలోనికి రాగానే కుల గణన సర్వే ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అన్ని వర్గాలు తెలుసుకునే విధంగా తెలంగాణ శాసనసభ కులగణన ఆమోదించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో


ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్‌ప్రభుత్వనిర్ణయాన్ని స్వాగతిస్తూ డప్పులు వాయిస్తూ హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్‌నేతలు జగదీశ్వర్‌గౌడ్ తదితరులు

శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు రాములుగౌడ్, బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్‌గౌడ్, కనకమామిడి నరేందర్, శేఖర్ ముదిరాజ్, మన్నెపల్లి సాంబశివరావు, ఉరిటి వెంకట్రావు, ప్రభాకర్‌రెడ్డి, కట్ల శేఖర్‌రెడ్డి, వల్లపు సురేందర్, రాజేందర్‌గౌడ్, పట్వారి శశిధర్, గఫూర్, విజయ భాస్కర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బాష్పకయాదగిరి, శ్యామ్, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, జహాంగీర్, యాదయ్య, రవికుమార్, రామచందర్, యలమంచి ఉదయ్‌కిరణ్, సత్తిరెడ్డి, పద్మారావు, నయిమ్, రాజేశ్, యాదగిరి, వెంకటేశ్, హనుమంత్, జవీద్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మన్, భరత్, బాలరాజ్, సత్యనారాయణయాదవ్, కృష్ణయాదవ్, అస్లం, శివగౌడ్, జగదీశ్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్‌గౌడ్, ఆదిత్య ముదిరాజ్, మదు, వెంకటేశ్, మహిళా నాయకులు సునీతరెడ్డి కల్పన, ఏకాంత్, లక్ష్మి, శిరిష, సతుర్, జయ, శివాని, శాంత, సావిత్రి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే కులగణన చారిత్రాత్మక నిర్ణయం

-బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

తెలంగాణ చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశంలోనే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బలహీన వర్గాల జనాభా గణాంకాలపై చర్యలు చేపట్టడం ఆనందకరమని ఈ సర్వే నివేదికకు పూర్తి చట్టబద్ధత కల్పించాలని ఉద్దేశంతో కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రి మండలి అమల్లోకి తెచ్చిందన్నారు. రాష్ట్రంలో నవంబర్ 6,2024న సర్వే ప్రారంభించగా 25 డిసెంబర్ 2024 నాటికి పూర్తి అయ్యిందని 50 రోజులు సర్వే ముగిసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46.25 ఉన్న బీసీలు మైనార్టీల లోని బీసీలు కలుపుకొని 56.33 ఉండడం బీసీలందరికీ సమాజంలో సముచితమైన గౌరవ స్థానం కల్పించాలన్న ఆలోచన చేసిందేనన్నారు. ఇతర రాష్ట్రాలలో ఇలాంటి ప్రక్రియ న్యాయస్థానాల ముందు నిలవకపోవడంతో అలాంటి తప్పిదం జరగకుండా సర్వే పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకున్నారని, అందుకు బీసీ సామాజిక వర్గాలకు న్యాయం జరగాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా గత 75 సంవత్సరాలలో ఎన్నో వినతులు వచ్చిన బలహీనవర్గాలు, ఇతర కులాలు, ఉపకులాలకు, సంబంధించిన వివరాలు సేకరించబడలేదని అందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం



చేశారు. సుప్రీం కోర్టు తీర్పు అనంతరం వర్గీకరణ అమలు చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అన్నారు. రాష్ట్రంలో ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని షెడ్యూలు కులాలలో సంఖ్యాపరంగా అధికంగా ఉన్న మాదిగ ఉపకులాలు తొమ్మిది శాతం రిజర్వేషన్లు ఖరారు చేసిందని మాల ఉపకులాలను ఐదు శాతంగా అత్యంత వెనుకబడిన బుడగ జంగాలు తదితర కులాలకు ఒక శాతం రిజర్వేషన్ కేటాయించిందని ఈ నేపథ్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులతో పాటు ఇతర మైనార్టీ వర్గాలకు మేలు జరిగే అవకాశం ఉందని దీనితో విద్య, ఉద్యోగం, రాజకీయం, అని తేడా లేకుండా అన్ని రంగాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్లను స్వాగతిస్తున్నామని ఈ ఆనందాన్ని మా బీసీ సామాజిక వర్గంతో పంచుకునేందుకు ఆనందపడుతున్నానని శ్రీకాంత్ పేర్కొన్నారు.

## పేద ప్రజలకు మేలు చేసేలా కేంద్ర బడ్జెట్

**అత్తాపూర్ ఫిబ్రవరి5, ప్రభాతవార్త :**

దేశంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలకు మేలు చేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని పలువురు బిజెపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా బస్ స్టాప్ లో డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ…దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదల అభ్యున్నతే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని దేశ ప్రజలు నరేంద్రమోడీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కొమరయ్య ,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడం సుధాకర్ ,అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ ,కిరణ్ ,విజయ్, ప్రణవ, ,తదితరులు, పాల్గొన్నారు

## బిసి కులగణన వివరాలు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పొందుపరచాలి

### గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

బీసీ కులగణన వివరాలు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పొందుపరిచి ప్రభుత్వ చిత్తశుద్ధి ప్రకటించుకోవాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ కులగణన వివరాలు, రాష్ట్రంలో బీసీ కులాల జనాభా ఎంతో వివరణ పట్టిక విడుదల చేసి, కులగణనపై వస్తున్న ఆరోపణలు, విమర్శలను అధిగమించాలని సూచించారు. బీసీ కులాల జనాభా, ఏకులం జనాభా రాష్ట్రంలో ఎంత, గ్రామంలో ఎంత అనే వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో వెంటనే పొందుపరిస్తే ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలు విరుగడవుతాయని, సామాజిక శాంతి నెలకొంటుందని హితవు పలికారు. సూక్ష్మస్థాయిలో కులగణన వివరాల పట్టిక రావటం వల్ల బీసీల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపైన సమగ్రమైన ముందడుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

## ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి పాటుపడాలి : సంతోష్


తుకారాంగేట్ శ్రీ పహాడి హన్‌మాన్ దేవాలయం నూతన ధర్మకర్తలను సన్మానిస్తున్న ఆదం సంతోష్ తదితరులు

**అడ్డగుట్ట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తుకారాంగేట్ శ్రీపహాడి హన్‌మాన్ దేవాలయం నూతన ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి పాటుపడాలని సికింద్రాబాద్ కంస్టెటెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్ తెలిపారు. పహాడి హన్‌మాన్ దేవాలయం చైర్మన్ మేకల లక్ష్మణ్ ప్రసాద్ (లల్లూ), ధర్మకర్తలు మూర్తి, విష్ణుప్రసాద్, విఠల్, విజయ లక్ష్మి, సంతోష్‌లు బుధవారం ఆదం సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిసి అభినందనలు తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డికి శుభలేఖ అందజేత

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 7వ తేదీన సాయంత్రి ఇంపీరియల్ గార్డెన్‌లో తన సోదరుడు జంపన రవి కుమారుడి వివాహానికి హాజరు కావాలని సిఎం రేవంత్ రెడ్డికి శుభలేఖను అందజేశారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : హన్మంత్‌రెడ్డి

**కొంపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు హన్మంత్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లా పూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ 1 వార్డ్ ఎల్‌జి విస్టాస్ లేఔట్, ప్రిథ్వి, అద్విక్ అపార్ట్మెంట్స్ కాలనీలో మౌలిక సదుపాలయాలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు గత రెండు రోజుల క్రితం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసి విన్నవించారు. బుధ వారం హన్మంత్ రెడ్డి కాలనీకి వెళ్లి రోడు పరిశీలించి సదరు కమీషనర్ తో మాట్లాడి వీలైనంత త్వరలో సీసీ రోడ్, డ్రైనేజీ స్పెషల్ ఫండ్స్ ద్వారా వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, అశోక్ రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, భాగ్య రెడ్డి, నరేందర్ రెడ్డి, పవన్ పాల్గొన్నారు.


# మెయిన్ రోడ్డుకు వెళ్లే దారిని వదలాలి

-రోడ్డు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు

**అత్తాపూర్ ఫిబ్రవరి5, ప్రభాతవార్త :**

మెయిన్ రోడ్డుకు వెళ్లే దారిని ఆక్రమించి కుమ్మరి రాములు, వారి కొడుకులు కుండలు కాల్చే కుమ్మరి (ఆమ్)ను ఆసరా చేసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు అడిగితే దుర్భాషలాడుతున్నట్లు లక్ష్మణ్ సాగర్, చిత్రాల ప్రవీణ్, మంగమ్మలు ఆరోపించారు. బుధవారం వారు మాట్లాడుతూ…. రాజేంద్రగనర్ పరిధిలోని లక్ష్మీగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయం ఎదురుగ ప్రవీణ్ సాగర్ ఇంటి పక్కన నివాసం ఉంటున్నా కుమ్మరి రాములు వారి కొడుకులు ఇంటి ముందు ఉన్న 8 ఫీట్ల రోడ్డును ఆక్రమించి రాకపోకలను నిలిపివేసి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ రహదారిన ప్రయాణాలు సాగిస్తున్నామని ఇప్పుడు మెయిన్ రోడ్డుకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా మారుతుందని అదేవిధంగా అక్కడి నుండి మురుగు నీటి


కబ్జాకు గురవుతున్న 8 ఫీట్ల రోడ్డు దృశ్యం

సరఫరా డ్రైనేజి లైన్ ఉన్నట్లు తెలిపారు. కావున రోడ్డు కబ్జాకు గురికాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు కబ్జాను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బిసిల పట్ల కొత్తరకం మోసానికి ఒడిగట్టిన సిఎం రేవంత్ రెడ్డి

-తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన చేపట్టి తద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మించి మోసం చేశారని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. హైదరాబాద్, కోఠి, తురుప్‌బజార్, బిసిసిఈ భవన్‌లో తెలంగాణ బిసి కులాల ఐక్య వేదిక నిర్వహించిన కార్యక్రమానికి వేదిక అధ్యక్షులు పాండు యాదవ్ అధ్యక్షత వహించగా ఎర్ర సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదిక సీనియర్ నాయకులూ అక్కల బాబు గౌడ్ రచించిన "విముక్తి" రాజకీయ కవిత సంపుటి పుస్తకాన్ని ఎర్ర సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ బిసిల జనాభాను మోసపూరితంగా 54 శతం నుండి 46 శతం తగ్గించి 6.5 శాతంవారిని 16 శాతానికి పెంచి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. గతంలో జరిగిన మోసాలకంటే బిసిల పట్ల కొత్తరకం మోసానికి రేవంత్ రెడ్డి ఒడిగట్టాడని పేర్కొన్నారు. ఓసి జనాభాను పెంచి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ఉపయోగించుకొనే దుర్మార్గ ప్రయత్నమే ఈ అసెంబ్లీ తీర్మానం అని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, విజిఆర్ నారగోని, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

అలాగే గత కెసిఆర్ ప్రభుత్వంలో 51 బిసిలు ఉన్నారనే గణాంకాలు తమ సర్వేలో వచ్చాయని చెప్పినా ఆ సర్వేలను అధికారికంగా ఎందుకు ముందుంచలేదని ప్రశ్నించారు. బిసిలకు జరగుతున్న అన్యాయాలలు, పార్టీల మోసాలపై ఈ నెల 22 వ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని, వచ్చే నెల 9 న వేదిక సీనియర్ నాయకులూ డా. నరహరి ఆధ్వర్యంలో జరిగే జుక్కల్ మహాసభకు అందరు హాజరు కావాలని ఎర్ర సత్యనారాయణ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో నాయకులూ విజిఆర్ నారగోని, నాగుల శ్రీనివాస్ యాదవ్, సంధ్య, కాశీనాథ్, అరుణ్, చెన్నయ్య, ఆరెపల్లి నవీన్ పాల్గొన్నారు.

## సంగీత గురువు రామాచారికి వంశీ -కె.వి.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు

**రవీంద్రభారతి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు, నంది అవార్డుతోపాటు ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులను అందుకొని లిటిల్ మ్యూజిక్ అకాడమీ సంస్థను స్థాపించి వందలాదిమందిని చిన్ననాటి నుండే గొప్ప గాయకులుగా తీర్చిదిద్దిన ప్రఖ్యాత స్వరకర్త, గురువు కొమాండూరి రామాచారికి ప్రతిష్టాత్మక వంశీ–కె.వి.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డుతో సత్కరించనున్నట్లు వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ శిరోమణి డా. వంశీ రామరాజు మీడియాకు తెలిపారు. ఈమేరకు వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 9వ తేదీ ఆదివారం సాయంత్రం 5 నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణ 73వ జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని వంశీ రామరాజు నిర్వహణలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత ఆచార్య ఎన్.గోపి సభాధ్యక్షతన జరిగే ఈ వేడుకలకు మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల పూర్వ గవర్నరు కె.విద్యాసాగర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై విశిష్ట అతిథి కిమ్స్ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, గౌరవ అతిథులు దైవజ్ఞశర్మ, రేలంగి నరసింహారావు తదితర ప్రముఖులతో కలిసి సంస్థ తరపున డా. కె.రామాచారిని ఘనంగా సత్కరించి వంశీ–కె.వి.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డును ప్రదానం చేస్తారని వివరించారు. సభకుముందు కె.రామాచారి శిష్యబృందంచే సంగీత విభావరి, పలే శాస్త్రీయ నృత్యప్రదర్శనలుంటాయని, అధికసంఖ్యలో సంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని ఆస్వాదించి విజయవంతం చేయాలని వంశీరామరాజు కోరారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి మాదిగ సంఘాల ఫ్రంట్ కృతజ్ఞతలు


అభివాదం తెలుపుతున్న కనకరాజు, రాజుమాదిగ, సంగీతం రాజలింగం తదితరులు

**సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి యావత్ మాదిగ జాతి తరపున మాదిగ సంఘాల ఫ్రంట్ కృతజ్ఞతలు తెలిపింది. ఇది మాదిగ అమర వీరుల విజయమని, అమరులకు ప్రత్యేకం నివాళులు అర్పిస్తున్నామని ఫ్రంట్ నాయకులు చెప్పారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగలకు ప్రభుత్వం 9 శాతం రిజర్వేషన్‌లు కల్పిందని, కాని జనాభాకు తగ్గట్టుగా 10 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ఎన్నో దశాబ్ధాలు మాదిగలు నష్టపోయారని, మూడు దశాబ్దాలుగా చేసిన ఉద్యమం వల్ల ఉద్యమ అకాంక్షలను రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహలకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మాదిగ సంఘాల నాయకులు సంగీతం రాజలింగం, లాయర్ మల్లన్న మాదిగ, బొక్కల వెంకటస్వామి, బాలరాజు, గుండా రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి మత సామరస్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా



సమావేశంలో మాట్లాడుతున్న దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా

**చార్మినార్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** శాంతి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, శాంతి మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా అన్నారు. పాతబస్తీ అలీజాకోట్లలోని సంజేరా ఫంక్షన్ హాల్‌లో బుధవారం రాత్రి సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి సౌత్ జోన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి సౌత్ జోన్ రూపొందించిన కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను డిసిపి స్నేహ మెహ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి ఉంటే మంచి కంపెనీలు వస్తాయని తెలిపారు. శాంతి మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలని ఆమె తెలియజేశారు. శాంతి చాలా అవసరమని, శాంతితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె తెలియజేశారు. రంజాన్ మాసంలోఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయనున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం అదనపు డిసిపి ఎంఎ మాజిద్, మీర్‌చౌక్ ఏసిపి వెంకటేశ్వరరావు, చార్మినార్ ఏసిపి చంద్రశేఖర్, మీర్ చౌక్ సీఐ రవీందర్, చార్మినార్ సీఐ చంద్రశేఖర్, పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఆల్ జోన్స్ కార్యదర్శి శ్రీ కృష్ణ శర్మ, సౌత్ జోన్ ప్రెసిడెంట్ ఖాజా అబ్దుల్ మొయిజుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు, పీస్ కమిటి ప్రతినిధులు టిప్పు సోనీ. ప్రభాకర్ రావు, రాందేవ్ అగర్వాల్, నరసింహా గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## 8న అమ్మ వారి ఆలయంలో కుంకుమార్చన

**బేగంపేట ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి దేవాలయంలో ఈ నెల 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈ ఓ మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల ధర్నా, నిరసన ప్రదర్శన


అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎస్. రాజు ఉస్తాద్

**సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అనేక మంది మాలలు బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా, నిరసన ప్రదర్శన చేపట్టారు. మాలలు వర్గీకరణకు, సిఎంకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి పోస్టర్‌పై చెప్పులతో కొట్టి, కాళ్లతో తొక్కి దగ్ధం చేయడానికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఆ పోస్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రైట్స్ ప్రొటెక్షన్ సొసైటి జాతీయ అధ్యక్షుడు ఎస్. రాజు ఉస్తాద్, మాల సంఘాల నాయకులు కె.బాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ గతంలో వర్గీకరణ చెల్లదని అన్ని కమిషన్‌తోపాటు, హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టివేసిందని చెప్పారు. అయినప్పటికి సిఎం రేవంత్‌రెడ్డి మాలలపై కక్షపూరితంగా వర్గీకరణ చేసి మాలలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. యావత్ మాదిగ జాతి బిజెపి ఓట్లు వేశాయని, మాలలు మాత్రం కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వస్తే మాలలకు తీరని ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. తప్పుల తడకగా ఎస్సీ జనాభా కమిషన్ లెక్కలు ఉన్నాయని, వర్గీకరణ వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా న్యాయపోరాటం, ప్రజా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్రలు


పర్వత్‌నగర్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు బస్తీల కాలనీలో పాదయాత్రలు నిరన్వహించి వాటి పరిష్కారానికి తగిన విధంగా కృషి చేయటం జరుగుతుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహించారు. స్థానికంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా సీసీ రోడ్లు, విద్యుత్ దీపాల సమస్య కూడా ఉందని స్థానికులు తెలపగా కార్పొరేటర్ స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు. తాను ప్రజలకు అన్ని వేల అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పర్వత్‌నగర్ అధ్యక్షులు జాహేద్ షరీఫ్, టీఆర్ఎస్ రాజు, బ్రహ్మ, కళ్యాణ్‌నాయక్, తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## 9న బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికలు

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ప్రతి రెండు సంవత్సరాలకొకసారి జరిగే బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో భాగంగా న్యూరామారావునగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఈనెల 9వ తేదీ ఆదివారం జరగనున్నాయి. ఈ ఎన్నికలకు అధ్యక్షుని పోటీలో ప్రస్తుత అధ్యక్షులు కె.రామిరెడ్డి సీలింగ్ ఫ్యాను గుర్తుతో పోటీ చేస్తుండగా మరో అభ్యర్థి గిరిధర్ రైజింగ్ సన్ గుర్తుతో పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికలకు అధికారిగా పి.నరసింగరావు వ్యవహరిస్తున్నారు.

## వేసవి కాలంలో విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి

- రాజేంద్రనగర్ ఎస్ఈ రామ్మోహన్

**మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నిరంతర విద్యుత్ అందించాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతుందని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఇ రామ్మోహన్ అన్నారు. శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క, టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఆదేశాలు మేరకు రాజేంద్రనగర్ డిఈ రత్నాకర్ రావు అధ్యక్షతన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ, రమేష్‌లతో కలిసి ఆయన వేసవి కాలంలో విద్యుత్ సరఫరాపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి పర్యవేక్షించేందుకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ రామ్మోహన్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ ప్రాంతాలలో ఉన్న విద్యుత్ సమస్యలను ఆయా ప్రాంతాల విద్యుత్ అధికారుల దృష్టికి రావాలని కోరారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించటానికి తగిన చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. వినియోగదారులు నుంచి వచ్చిన ఫిర్యాదులను అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని ఆయన తెలియజేశారు. డివిజన్‌లో 6 పిటిఆర్‌లు, 5 పిటిఆర్ స్థాయిని పెంచడం వంటి పనులు, ఇంటర్ లింక్ లైన్స్ పనులు చేపట్టాలని, అదే విధంగా లైన్స్ విభజన పనులు, వినియోగదారులకు అనుగుణంగా 85 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచటానికి 80 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ఎస్ఈ రామ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**ఆదిభట్ల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదిభట్ల సమీపంలోని ఎరోస్పేస్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో మహేశ్వరం ఎస్ఓటి ఆదిభట్ల పోలీసులు దాడి చేశారు. ఈ క్రమంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు ఆనంద్ కుమార్ శర్మ (29), అవినాష్ యాదవ్ (22) పట్టుబడ్డారు. వీరి వద్ద నుండి 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 37,500 ఉంటుందని అంచనా వేశారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నర్సింహ

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రెండోదఫా ఇస్మాయిల్ ఖాన్‌గూడకు చెందిన అచ్చిని నర్సింహను నియమించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. పోచారం మున్సిపల్ ఇస్మాయిల్ ఖాన్‌గూడకు చెందిన అచ్చిని నర్సింహ మొదటి నుండి బీజేపీ ఉండి పార్టీలో ఆయా పదవులు పొందినట్లు తెలిపారు. మొదట ఇంటర్ చదువుతుండగానే విద్యార్థి దశలోనే ఏబీవీపీలో చేరి పనిచేశారు. గ్రామంలో ఫ్రెండ్స్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా గ్రామంలో పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం బీజేపీలో గ్రామ, మండల స్థాయిలో పలు పదవులు చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడిగా సైతం పనిచేశారు. సింగిల్ విండో డైరక్టర్‌గా, ఎంపీటీసీగా గెలుపొంది మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఇటీవల రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యుడిగా రెండేళ్ల పదవి పూర్తిచేసుకోగా తిరిగి అదే పదవిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ రాష్ట్ర కమిటీలో కౌన్సిల్ సభ్యుడిగా పదవి పొందినందుకు పార్టీ నాయకులు అచ్చిని నర్సింహకు శాలువా కప్పి సత్కరించారు. తనకు పార్టీ రెండో దఫా రాష్ట్ర కమిటీలో కౌన్సిల్ సభ్యుడిగా పదవి కేటాయించినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అచ్చిని నర్సింహ అన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం

### బీజేపీ నేత టి.ఆచారి



చంద్రాయణపల్లిలో పలువురులను బీజేపీలోకి చేర్చుకుంటున్న ఆచారి

**ఆమనగల్లు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అందిస్తున్న సుస్థిరపాలనతో దేశం సమాగ్రాభివృద్ధి సాధిస్తూ అగ్రదేశాలకు ధీటుగా నిలిచి ప్రపంచ స్థాయిలో భారతదేశం ఖ్యాతిగడిస్తుందని జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి అన్నారు. మోడీ నాయకత్వంపై ప్రజల్లో రెట్టింపు విశ్వాసం పెరిగిపోయిందని, పట్టణాలతోపాటు మారుమూల గ్రామాల్లో కూడా బీజేపీ చాలా బలంగా తయారైందని ఆయన తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయణపల్లి గ్రామంలో తాజామాజీ కౌన్సిలర్ కృష్ణనాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఆచారి సమక్షంలో తండాకు చెందిన సురేందర్‌నాయక్, ఎన్ గోపి, అశోక్, కేతావత్ శివరాం, వి. శంకర్‌తోపాటు పలువురులు బీజేపీలో చేరినట్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆపార్టీ పట్ల విశ్వాసం సన్నగిల్లడంతో వీరంతా తిరిగి సొంత గూటికి చేరినట్లు బీజేపీ స్పష్టం చేసింది. ఈమేరకు చంద్రాయణపల్లిలో ఆచారి పర్యటించి ప్రజలతో ముచ్చటించారు. అనంతరం విక్రమ్‌రెడ్డితో అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆచారి మాట్లాడుతూ ప్రజలను వంచించడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో పోటీపడుతున్నాయని, పాలనవైఫల్యాలను కప్పిపుచుకునేందుకు ఇరు పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి తప్ప ఒరగబెట్టిందేమిలేదని ఆచారి ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రకటించిందని, 12లక్షవరకు పన్ను మినహాయింపును కేంద్రం ప్రకటించడాన్ని ఆయన ఉదహరించారు. కాగా జాతీయ స్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు అన్ని రంగాలు పురోగతి సాధించాలంటే కేవలం బీజేపీ పాలనతోనే సాధ్యమని ఆయన ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేందుకు సిద్దంగా ఉందని, అన్ని స్థాయిల ఎన్నికల్లో పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ఆచారి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గోరటి నర్సింహ్మ, చెక్కాల లక్ష్మణ్, దుడ్డు కృష్ణయాదవ్, రవిరాథోడ్, పద్మప్రశాంత్, విష్ణుచారి, మల్య, అమ్ము, రమేష్, లక్య, నరసింహ, కళ్యాణ్, శ్రీకాంత్, వాసు, శంకర్, సిద్దు, లక్ష్మణ్, రాములు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామంలో డప్పు పెద్దయ్య చనిపోవడం జరిగింది ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి గారు మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా 300000 వేల రూపాయలు ఆర్థిక సాహాయం చేశారు... మరియు మండల కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి గారు మృతుడి కుటుంబానికి 400000 ఆర్థిక సహాయం చేశారు...... ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు, నాయకులు సురేందర్, రవి, శంకర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు, మహేష్, విష్ణు, జంగయ్య, శంకరయ్య, కిరణ్, రాములు, యాదయ్య, కృష్ణయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలి



**తలకొండపలి, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త** వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాల్లో పాల్గొనా లని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నకు ఆహ్వాన పత్రిక అందజేత రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం.. వెల్జాల్ గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ వారి బ్రహ్మోత్స వాలు ఈనెల ఫిబ్రవరి 7, 8, 9, తేదీల్లో బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్స వాల్లో పాల్గొనాలని ఈరో జు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ని కలిసి ఆహ్వానపత్రిక అందజేసిన ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి చెర్ల వెంకట్ రెడ్డి, పిఅశోక్ బాబు బి నర్సింహులు గారు కల్వకోలు యాదగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్నపై డిసిపికి రెడ్డిసేవాసమితి ఫిర్యాదు

**శంషాబాద్. ఫిబ్రవరి 5. ప్రభాత వార్త.** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రెడ్డి సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శంషాబాద్ డిసిపి రాజేష్ ను బుధవారం కలిసి ఫిర్యాదు చేశారు .. తన వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకోసం ఇతర కులా లను కించపరచడం, అవహేళన చేయడం వెంటనే మానుకోకపోతే తీన్మార్ మల్లన్నకు వివిధ వర్గాల ప్రజలు తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించాలని సూచించారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి ఏం మా ట్లాడాలో, ఎలా వ్యవహరించాలో తెలియని మల్లన్నను కాంగ్రెస్ పార్టీ, ప్రభున్న త్వ వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. సమితి అధ్యక్షులు మునగాల సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి జనార్ధన్ రెడ్డి, ముఖ్య సలహాదారు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, కూచిరెడ్డి శంకర్ రెడ్డి, జగ్జీవన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాదిరెడ్డి శివారెడ్డి, బాబుల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, సంతోష్ రెడ్డి, నారాయ ణరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జయేందర్ రెడ్డి, పాండురంగారెడ్డి, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ప్రహరీ గోడ కూల్చివేసిన హైడ్రా



**శంషాబాద్. ఫిబ్రవరి 5. ప్రభాతవార్త .:** కొద్ది రోజులుగా దూకుడు పెంచిన హైడ్రా మళ్లీ కూల్చివేతలకు ఉపక్రమించింది. శంషాబాద్ మునిసిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు బుధవారం తెల్లవారుజామున కూల్చివేశారు. సర్వే నంబర్ 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున హైడ్రా సిబ్బందితో వచ్చి కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడం తో కూల్చివేశారు . ఇది ఇలా ఉండగా ఇది తమ పట్టా భూమి అని మాదిరెడ్డి సురేందర్ రెడ్డి. కొలను రవీందర్ రెడ్డిలు తెలిపారు . తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు . హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. ఈ భూమిని తాము 2006లో చట్టబద్ధంగా ఖరీదు చేశామని వారు వివరించారు. ఎవరైనా ఫిర్యాదు చేసే దానిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సింది పోయి అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని కూల్చివేయడం సమంజసం కాదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుకు సంబంధించిన వివాదంకోర్టులో నడుస్తుండగా అధికారులు ఎలా కుల్చివేస్తారని వారు ప్రశ్నించారు.

## స్వర్ణ భారతి ట్రస్టులో ఉచిత టైలరింగ్ ప్రోగ్రాం

**శంషాబాద్, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త** శంషాబాద్ మండలంలోని ముచ్చింతల గ్రామంలో ఉన్న స్వర్ణ భారత్ ట్రస్ట్. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్తంగా టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమెన్స్ టైలరింగ్ కు సంబంధించి 30 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఓ ప్రకటనలో తెలిపారు. 19 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల ఏడవ తేదీ నుండి శిక్షణ కార్యక్రమం మొదలవుతుందన్నారు. ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని వారు వివరించారు. 30 రోజులపాటు ఉచిత భోజనం. ఉచిత వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. రంగారెడ్డి జిల్లా వికారాబాద్ మేడ్చల్ జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంతాల వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 7893 121143 కీ సంప్రదించాలని సూచించారు.

## ఎమ్మార్పీఎస్ ఏబీసీడీ వర్గీకరణకు మాజీ ఎమ్మెల్యే మద్దతు



**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ ఏబీసీడీ వర్గీకరణ న్యాయమైన డిమాండకు మద్దతు ప్రకటించి, కరపత్రం విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కొడంగల్ మండల కేంద్రంలో ఏ బి సి డి వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలు చేస్తున్న పోరాటం న్యాయమైనదని దానికి పూర్తిగా మద్దతు ప్రకటించి, కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్కప్ప, కార్యదర్శి అంజి మాదిగ, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, రవీందర్ చారి, నర్మదా క్రిష్టప్ప, మహేందర్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సాహిత్య కార్యక్రమానికి తాండూర్ కవులకు ఆహ్వానం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో ఆదిలీల ఫౌండేషన్, తెలుగు సాహిత్య కళా పీఠం, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 8, 9 తేదీలలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో నిర్వహిస్తున్న సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడానికి తమకు ఆహ్వానం అందినట్లు కోటం చంద్రశేఖర్, వడిచర్ల సత్యం లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో కవిసమ్మేళం, అష్టావధానం, నాటక ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు.

## అర్ధ మండల శివ దీక్షలు ప్రారంభం

### -హస్నాబాద్ లో 40 మంది స్వాముల దీక్ష స్వీకరణ

**దుద్యాల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** శివ స్వాములు అర్ధమండల దీక్షలు బుధవారం స్వీకరించారు. మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, శివాలయంలో పురోహితుడు ప్రేమ్ శంకర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 40 మంది స్వాములు అర్ధ మండల దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వాములు స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. శివాష్టకం శరణుఘోశలను పాడుతూ పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఈ దీక్షతో వ్యక్తిగతంగా, గ్రామానికి మేలు జరగాలని స్వామివారిని వేడుకున్నారు. శివరాత్రి వరకు 21 రోజుల పాటు ఈ దీక్షలో ఉంటామన్నారు. దీక్ష స్వీకరించిన వారిలో రాజు, రమేష్, శ్రీశైలం, వెంకటేష్, రవి, మల్లేష్, సురేష్, ఎల్లప్ప, రాములు, శివ, మహంతేశ్, రవి, మోహన్, మురళి, భీమయ్య, శ్రీనివాస్, మహేష్ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**దుద్యాల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** సైబర్ క్రైమ్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ యాదగిరి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో సైబర్ క్రైమ్ నేరాలకు సంబంధించిన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొంతమంది సైబర్ నేరగాళ్లు మీకు బ్యాంకు లోన్ మంజూరు చేసిందని వెంటనే కొన్ని వివరాలు అందించాలని ఫోన్ కాల్స్ చేస్తారని, ఫోన్ కాల్స్ చేసి ఓటిపిలు చెప్పండి అని మీ ఆధార్ కార్డు నెంబర్, పాన్ కార్డు నెంబర్, ఇతర సమాచారం తెలపండి అని ఏదో ఒక ఆశ చూపి వివరాలు సేకరించడానికి ప్రయత్నం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఖాజ, పిఎసిఎస్ డైరెక్టర్ ఖలీల్, సత్యనారాయణ, పోల్కంపల్లి కృష్ణ, రవీందర్, పాండు నాయక్, మొనయ్య, దస్తప్ప, సాదిక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బోర్‌వెల్ వాహనానికి పూజలు చేస్తున్న యాదయ్య గౌడ్, గ్రామస్థులు

## నీటి ఎద్దడి నివారణకు సొంత ఖర్చులతో బోరు

### బీఆర్ఎస్ నాయకుడు కంది యాదయ్య గౌడ్ ఔదార్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 05) :** ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి తన సొంత నిధులతో బోరువేసిన స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కంది యాదయ్య గౌడ్ బుధవారం గ్రామస్థులతో కలిసి బోరువెల్ వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్య వాటిల్లకుండా తనవంతు సహకారం అందిస్తున్నట్లు యాదయ్య గౌడ్ తెలిపారు. ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛందంగా బోరు వేసినందుకు గ్రామస్థులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

## ఇద్దరు ఎస్ఐలు బదిలీలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ ఎస్ఐతో పాటు మరో ఎస్ఐకు స్థానచలనం కలిగింది. ఎంతో కాలంగా పనిచేస్తున్న మహిళా ఎస్ఐ దేవకి షాబాద్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కాగా, ఇదే పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న బలరాం మాధాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అదేవిధంగా షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ రవీందర్ నాయక్ కొందుర్గు పోలీస్ స్టేషన్కు బదిలీ కాగా, కొందుర్గు పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ కృష్ణయ్య షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అదేవిధంగా నందిగామ ఎస్ఐగా కేతావత్ దేవరాజ్ నాయక్ బదిలీపై రానున్నారు.

## నేరాలను అరికట్టేందుకు అడుగులు

### -పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్



**పరిగి రూరల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** పరిగి మండల పరిధిలోని వివిధ ప్రాంతాలలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంతో రాపోలు గ్రామంలో బుధవారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ ప్రధాన చౌరస్తా లో పరిగి పోలీస్ సిబ్బంది ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో రోజు రోజుకు నేరాలు పెరుగుతున్నాయని, ఎక్కువ దొంగతనాలు తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. గ్రామంలో అందరూ సీసీ కెమెరాలు ప్రతి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివలన దొంగతనాలు చేసేవారు అక్రమాలకు పాల్పడేవారు భయపడతారని తెలిపారు. నేరాలు జరిగినా..వాటిని కనిపెట్టేందుకు పోలీసులకు తేలికగా ఉంటుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్లు వాడుతున్నందున వారిని టార్గెట్ చేసి సైబర్ క్రైమ్ నేరస్తులు అనవసరమైన లింకులు పెట్టి , ఓటిపి ల పేరుతో ఫోన్లు చేసి మెసేజ్ లు పంపి డబ్బులు దండుకోవడానికి ఎత్తులు వేస్తున్నారని అన్నారు. సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగవర్ధన్, వెంకటేష్, నరసింహారెడ్డి, రాకేష్, మాణిక్యం, మాజీ సర్పంచ్ జంగయ్య, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో వేసవి కార్యాచరణ పనుల కారణంగా గురువారం అరగంట పాటు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కొండాపూర్ ఉపకేంద్రం పరిధిలోని 11కెవి సింగరేణికాలనీ ఫీడర్, బాలాజీనగర్ ఫీడర్, ఘట్‌కేసర్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి హెచ్‌పిసిఎల్ ఫీడర్ పరిధిలోని సింగరేణికాలనీ, పటేల్‌నగర్, హెచ్‌పిసిఎల్ ప్రాంతాల్లో ఉదయం 10:30 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.


## 3 వేల మంది మహిళలకు ఉపాధి కల్పణే లక్ష్యం

### టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు టాస్క్ సి ఓ ఓ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 3,000 మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అందుకు తగ్గ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. బుధవారం హైదరాబాద్ నగరంలో మాసబ్ ట్యాంక్ ప్రాంతంలోని టాస్క్ సి ఓ కార్యాలయంలో ప్రముఖ ఫాక్స్ కాన్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలో కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన 16 మంది మహిళలు పాల్గొని ఉద్యోగాలు పొందినట్లు సుంకి రెడ్డి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలో అవలంబించవలసిన అంశాలపై కూడా అవగాహన పెంపొందించామని, నేడు అది విజయవంతం అయ్యి ఉద్యోగాలు సాధించాలని ఆయన కొనియాడారు. రానున్న రోజులలో నియోజకవర్గ వ్యాప్తంగా మూడు వేల మంది మహిళలకు ఉపాధి ఉద్యోగ కల్పన ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఫోక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులు ఉన్నారు.

## మరో చరిత్రకు సిఎం రేవంత్ నాంది పలికారు

### అర్బన్ డౌలఫ్ మెంట్ చైర్మెన్, చల్లానర్సింహరెడ్డి



**మొయినాబాద్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త :** దేశంలోనే మరో చరిత్రకు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో చరిత్రకు నాందిపలికారని అర్బన్ డౌలఫ్ మెంట్ చైర్మెన్, చల్లానర్సింహరెడ్డి, అన్నారు, బుదవారం మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ డౌలఫ్ మెంట్ చైర్మెన్, చల్లానర్సింహరెడ్డి, అధ్యక్షతన పత్రికా సమావేశం ఏర్పాటు చేసారు, ఈ కార్యాక్రమంలో ముఖ్య అతిధిలుగా రాష్ట్ర ముదిరాజ్‌ల సంఘ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్, చేవెళ్ళ పార్లమెంట్ ఇన్‌చార్జ్ పామేన భీమ్‌భరత్, రాష్ట్ర స్పోక్‌పర్సన్ గౌరి సతీష్, పాల్గోన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడలేని విధంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ 13 నెలలోనే దేశంలో బీసి కులఘణన చేసి, 30 ఏళ్ళ సుదీర్ఘ వర్గీకరణ పోరాటాన్ని దేశ అత్యున్నత న్యాయస్దానం ఇచ్చిన తీర్పుమేరకు ఎస్సీలకు వర్గీకరణ చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు, రెవంత్ రెడ్డికి ఉందన్నారు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, మల్లికార్జున కార్గే చేవెళ్ళ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని నేరవేర్చారని ఈ సందర్బంగా వారికి కృతజ్ఞాతలు తెలిపారు, ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు తధితరులు పాల్గోన్నారు



## లక్ష డప్పులు వేల గొంతులను జయప్రదం చేయండి

**తలకొండపల్లి ప్రభాతవార్త, ఫిబ్రవరి 5 :** ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల వేల గొంతుల సభను జయప్రదం చేయడం కోసం పడకల్ గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు లక్ష డప్పుల వేల గొంతుల పోస్టర్ను ఎమ్మార్పీఎస్ అలాగే ఎం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘల ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చోటి రాము మాదిగ, శ్రీశైలం మాదిగ, ఎస్ ఎస్ యు నాయకులు అంబేద్కర్ మాజీ యూత్ అధ్యక్షులు చౌటి సతీష్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చోటి కిరణ్ మాదిగ, గంజాయి మహేష్ మాదిగ విద్యార్థి మిత్రులు శివగల మహేష్ మాదిగ, చౌటి ప్రదీప్ మాదిగ, చోటి నందు మాదిగ, బండగల కుమార్ మాదిగ, బండ గళ్ళ సురేష్ మాదిగ, బండ గళ్ళ మహేష్ మాదిగ, శివగల్లా రామలింగం మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అర్చన కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి

**మేడ్చల్, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డులోని కిష్టాపూర్ పరిధిలో గల అర్చన కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీవాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాలనీలో పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అర్చన సేవ సమితి అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుచ్చి రాములు, కోశాధికారి మన్మధరావు, కార్యవర్గ సభ్యుడు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

## బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు



**మేడ్చల్, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త :** బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన బుద్ది శ్రీనివాస్‌కు మేడ్చల్ బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన నివాసానికి వెళ్లి శాలువాతో పలువురు నాయకులు ఆయనను సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు అదిరోహించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్, మేడ్చల్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జగన్ గౌడ్, నాయకులు శ్రీకాంత్, ప్రేం దాస్, సర్వేశ్వర్‌రెడ్డి, రాజు, అర్జున్, వంశీదర్‌రెడ్డి, వంశీ, దశరథ, పుష్ప రెడ్డి, అనిత, మహేష్, అభిలాష్‌రెడ్డి, బాబు దాస్, నర్సింగ్, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలకు కేంద్రం స్వస్తి పలకాలి




**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర డిమాండ్ చేశారు. కేంద్ర నిర్ణయాలపై కార్మికవర్గం, రైతాంగవర్గం సమరశీల పోరాటాలకు ఏఐటీయూసీ పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. జాతీయ కార్మిక సంఘాల దేశవ్యాపిత నిరసన సందర్భంగా గురువారం ఘట్‌కేసర్ మండల సమితి ఆధ్వర్యంలో మున్సిపల్, సెక్యూరిటీ, ఆటో, సిహెచ్‌సి కార్మికులు కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై ఆందోళన నిర్వహించారు. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ నుంచి అండేద్కర్ చౌరస్తా మీదుగా సామాజిక ఆసుపత్రి వరకు ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు నిరసన ప్రదర్శన జరిపారు. జయచంద్ర మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేసి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుండటంతో కార్మికులు ఎర్ర జెండాలు పట్టుకొని దేశవ్యాప్తంగా నిరసనకు దిగారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాబు ధరలు కల్పించాలని, ఆందోళన చేస్తున్నప్పటికి బిజెపి ప్రభుత్వం స్పందించకపోగా రైతులపై ఉక్కుపాదం మోపుతుందని ఆయన విమర్శించారు. త్వరలో కార్మికులు, రైతులు ప్రత్యక్ష పోరాటాలకు సన్నద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఎం.రాంచందర్, సీపీఐ నాయకులు ఈ.మురళీ, సువర్ణ, అండాలు, అరుణ, జంగమ్మ, సభిత, రాంకుమార్, కృష్ణ, ధర్మేంధ్ర, బాలక్రిష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేలగొంతులు సభ వాయిదా

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఈనెల ఏడవ తేదీన జరుగల్సిన లక్ష డప్పులు వేల గొంతులు సభ కొన్ని కారణాల వలన వాయిదా వేస్తునట్టు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మన్యశ్రీ మందకృష్ణ మాదిగ, తెలియజేసినారు. కావున దయచేసి నియోజకవర్గంలోని మా దిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలు తెలుసుకోగలరు. త్వరలోనే మళ్లీ ఒక తేదీని ప్రకటించడం జరుగుతుంది అని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎస్ సోమశేఖర్ మాదిగ గారు ఒక ప్రకటనలు తెలియజేసినారు.

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE: RANGA REDDY DISTRICT AT L.B. NAGAR.
O.S.No. 137 of 2023

Between:-
**Mohammed Abdul Jabbar & another** ...Plaintiffs
and
**Syed Mohammed Ali & others** ...Defendants

To
**1. Ghousunnisa Begum** W/o Late Mir Sarwar Ali, aged about 80 years, Occ: Household, R/o H.No.5-5-826, Jahangir Nagar Colony, Chintalkunta Check Post, L.B. Nagar, Ranga Reddy Dist.
**2. Umi Hani Salma** W/o Shaida M. Khan, aged about 58 years, Occ: Household, R/o H.No. Jahangir Nagar Colony, Chintalkunta Check Post, L.B. Nagar, Ranga Reddy Dist.
...(DEFENDANTS No.7 & 8)

Please take notice that the Plaintiffs have filed the above suit for specific Performmance against Syed Mohammed Ali & others, in the said yourselves are the Defendants No.7 & 8, that the above case is posted to **13-2-2025** for yours appearance in case if yourselves are failed to appear before the above Court on **13-2-2025 at 10-30 A.M.** the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
**Sd/- MOHD. AYUB KHAN**
Advocate
17-2-790/6/B1, Ground Floor, Madannapet, Saidabad, Hyd.
Cell: 9493410787.



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్, పాశ్చ భాష, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

## హామీల ఆమలులో కాంగ్రెస్ విఫలం : బీఆర్ఎస్

**యాచారం,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బి ఆర్ ఎస్ పార్టీ యాచారం మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్, పాశ బాష అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయంలో అమలు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ,రైతుబంధు, రైతు బీమా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నిరుపేదలు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని ఆరోపించారు. ఎన్నికల లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని లేదంటే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది హెచ్చరించారు. ఫిబ్రవరి 9న బిఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, మాజీ సర్పంచ్లు హబీబుద్దీన్, రమావత్ జగదీష్ నాయక్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు ఒరుగంటి యాదయ్య, శంకర్ నాయక్, బీఆర్ఎస్ యువజన నాయకులు కాజు మహమ్మద్, మండలి గోపాల్, బొల్లంపల్లి వెంకటేష్ ,సాయికుమార్, శంకర్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన



మాట్లాడుతున్న సిపిపి కేపీవీ రాజు, సిఐ కృష్ణంరాజు

**యాచారం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** విద్యార్థులు దూరాలవాట్లకు దూరంగా ఉండి విద్యాబుద్ధులు నేర్చుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీ వీ రాజు అన్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇబ్రహీంపట్నం ఏసిపి కే పీ వీ రాజు ,హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, మత్తు పానీయాల నివారణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఏసిపి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాటకు జవదాటకుండా మంచి సన్మార్గంలో నడుచుకుంటూ విద్యాభ్యాసంలో సక్రమంగా అభ్యసించి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. నేటి పరిస్థితులలో ఆన్లైన్ గేమ్, మత్తు పదార్థాల వైపు కన్నెత్తి చూడరాదని హెచ్చరించారు. విద్యార్థి దశ ఎంతో ఉత్తమమైనదని బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి నైపుణ్యంతో ప్రతిభ చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తేజం రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం

**యాచారం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో సంవత్సర కాలం పూర్తయి నేడు ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేసినట్లు అధికార వర్గాల విశ్వసనీయ సమాచారం. ముందుగా ఎంపీటీసీ ఎంపీపీ లేక సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలా అనే దానిపై స్పష్టత త్వరలో రానుందని సమాచారం తెలుస్తుంది. రేపు మాపు ఎన్నికలు రావడంతో ఆశవాహులో సందిగ్ధం ఉంది తప్ప హుషారుగా కనిపిచడం లేదాని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రత్యేక అధికారుల పాలనలో అభివృద్ధి కుంటుపడిపోతుందని తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బోగస్ ఓట్ల ఏరివేత కలిసి చేపడదాం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు బీఆర్ఎస్ నేత రాజా వరప్రసాద్ పిలుపు**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 05) :** తెలంగాణలో ఏదైనా ఒక మండలాన్ని గానీ, ఒక పట్టణాన్ని గానీ, ఒక చిన్న గ్రామాన్ని గానీ నమూనాగా తీసుకొని బోగస్ ఓట్ల ఏరివేతను చేపడుదాం.. మీరు మాట్లాడింది వాస్తవమని తేలితే మీ కార్యాలయం ముందు నా ముక్కు భూమికి రాస్తానని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు సవాల్ విసిరారు. షాద్‌నగర్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కులగణనకు సంబంధించిన విషయంపై మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో బీఆర్ఎస్ లక్షలాది దొంగ ఓట్లను చేర్పించిందని మాట్లాడడం అత్యంత ఆక్షేపణీయమని, ఎమ్మెల్యే గారు తొమ్మిది నెలల క్రితం జరిగిన ఎంపీ ఎన్నికల్లోని ఓటర్ల జాబితాతో కూడా కులగణన సర్వే సరిపోవడం లేదని, పైగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎనమిది సీట్లు గెలిచిందని, బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదని, మీరన్నదే వాస్తవం అయితే అన్ని సీట్లు బీఆరఎస్ పార్టీ గెలిచేది కదా అని విమర్శించారు.

## ఉగాదికి కవి సమ్మేళనం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 05) :** రాబోయే తెలుగు సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ గ్రేడ్-1 శాఖ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మార్చి 29న శనివారం ఉదయం 10 గంటల సమయంలో స్థానిక గ్రంథాలయ ప్రాంగణంలోనే కవి సమ్మేళనం నిర్వహించేందుకు బుధవారం సమావేశం నిర్వహించి సభ్యుల అభిప్రాయాల మేరకు తీర్మానించినట్లు అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సమ్మేళనం కేవలం షాద్‌నగర్ తాలుకా కవులకు మాత్రమేనని, కవిత్వంపై సొంతంగా పట్టు ఉన్న వారిని వెలికితీసేందుకు, కవిత్వంలో అనుభవజ్ఞులైన న్యాయ నిర్ణేతల ఆధ్వర్యంలో నిస్పక్షపాతంగా విజేతలను నిర్ణయించి, మొదటి, రెండవ, మూడవ నగదు బహుమతులకు గాను ప్రోత్సాహక నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేయనున్నట్లు తెలిపారు. మార్చి 15వ తేదీలోపు పాల్గొనే వారి పేర్లతో పాటు స్వీయ కవిత్వాన్ని నమోదు చేసుకోవాలని, మార్చి 20 వరకు వారి యొక్క కవిత్వాన్ని స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. 20వ తేదీ తర్వాత వారి యొక్క స్వీయ కవిత్వాలు పరిగణలోకి తీసుకొని ఎవరి పేర్లయితే నిర్ణయిస్తారో వారు మాత్రమే సమ్మేళనంలో పాల్గొనడానికి అర్హులుగా ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు నక్క బాల్‌రాజ్ యాదవ్, వీరేష్, ప్రధాన కార్యదర్శి క్యూసెట్ శ్రీనివాస్, కార్యదర్శులు జూపల్లి చంద్రశేఖర్, సింగపాగ అనిల్, కోశాధికారి రవీందర్ గౌడ్, జాయింట్ ట్రెజరరీ కత్తి చంద్రశేఖరన, సభ్యులు కృష్ణారెడ్డి, ఆలోనిపల్లి రాజు గౌడ్, ర్యాకల శ్రీకాంత్, కాట్న రాజేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



శంషాబాద్‌లో మోదీ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు



మొగిలిగిద్దలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



మోదీ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న బీజేపి నేతలు



కొత్తూర్‌లో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

# ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**శంషాబాద్, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త.** దేశ ప్రజలందరికీ ఎంతో ఊరట కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఉన్నదని శంషాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా పేద ప్రజలకు మధ్యతరగతి వారికి ఉపయోగపడే విధంగా జనరాంజకంగా రూపొందించారని పేర్కొంటూ పెద్ద తూప్రా గ్రామంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు బి కృష్ణ . జి.శంకర్. సి యాదగిరి. సి ప్రవీణ్. కే రాజ్ కుమార్. బి ప్రవీణ్ గౌడ్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో..**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5 :** మొగిలిగిద్దలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల సురేందర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య మాట్లాడుతూ ఈ బడ్జెట్ పేద, ఉద్యోగ, బడుగు వర్గాలకు చెందిన బడ్జెట్ అని, దేశ చరిత్రలోనే మొదటిసారి ప్రజలందరికీ సంతృప్తి పరిచిన బడ్జెట్ ఇదేనని, దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ప్రధాని నరేంద్రమోదీ, నిర్మలా సీతారామన్ అని అన్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్త మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డు మూడు లక్షల నుండి ఐదు లక్షలకు పెంపొందించడం జరిగిందని, ఎస్సీ, ఎస్టీ మహిళలకు రెండు కోట్ల రుణం ఇచ్చి వాళ్లని పారిశ్రామిక వేత్తలు చేయడానికి ఈ బడ్జెట్‌లో ప్రోత్సహించినట్లు తెలిపారు. దేశ రక్షణలో ప్రపంచంలో మూడవ స్థానానికి చేరుకుందని అన్నారు. బూత్ అధ్యక్షులు మల్లెల నందు, అంబటి శివకుమార్, మాధగారి మహేష్, శక్తి కేంద్ర ఇంచార్జి పోగుల నర్సింలు, బీజేపీ నాయకులు మొగిలి నర్సింహులు, సార అంజయ్య, దేశమోని శివకుమార్, మరిపల్లి వెంకటేష్, మాధగారి రఘు, పండగ శ్రీకాంత్, పండగ భాను, శివ రామకృష్ణ, సందీప్, ప్రవీణ్, గణేష్, అజయ్, కిరణ్, శివ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

**నవాబుపేటలో..**

**నవాబుపేట ఫిబ్రవరి 05,ప్రభాతవార్త :** బీజేపీ ఆధ్వర్యంలో దేశప్రగతి ప్రతిష్టలు ప్రపంచస్థాయిలో నిలిపిన ఘనత ప్రధాని నరేంద్రమోదికి దక్కిందని బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్, జోతిబా పూలే, బాబు జగ్జివ న్‌రాం విగ్రహాల వద్ద రాష్ట్రానికి భారీ ఎత్తున నిధులు కెటాయించిన నేపథ్యంలో ప్రధాని మోది, కేంద్ర ఆర్థిక మంత్రి చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. ఇదివరకు ఏనాడు కెటాయించని విధంగా అధిక మొత్తం నిధులు రాష్ట్రానికి కెటాయించినందుకు హర్షం వ్యక్తం చేశారు. బీజేపి జిల్లా నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు గాలయ్య, పార్టీ మండల నాయకులు రత్నం, శ్రీహరి, గోపాల్‌రెడ్డి, పద్మారావు, జైపాల్‌రెడ్డి, నర్శింహచారి, రాం రెడ్డి, గోపాల్‌గౌడ్, కావలి నర్శింలు, మహేందర్‌రెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

**కొత్తూర్‌లో..**

**కొత్తూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** వికాసిత్ భారత్ దిశగా మోడీ బడ్జెట్ కొత్తూర్ బీజేపీ నేతల హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ చిప్రటానికి పాలాభిషేకం చేశారు. కొత్తూర్ మండల కేంద్రంలో బుధవారం బీజేపీ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు అత్తాపురం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 26 బడ్జెట్ పేదలు, రైతులు, మహిళలు, యువ తకు ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. బీజేపీ నాయకులు బావండ్ల మాణిక్యం, ప్రతాప్‌రెడ్డి, మోహన్‌సింగ్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

**శంకర్‌పల్లిలో..**

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** దేశంలోని పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్. రత్నం అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరికీ ఉపయోగపడేలా కేంద్ర ప్రభుత్వం 2025 26 బడ్జెట్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఉద్యోగులకు రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రాములు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు లీలావతి బయానంద్, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహ, కృష్ణారెడ్డి, బీర్ల సురేష్, శ్రీకాంత్ రెడ్డి నరసింహారెడ్డి, పండిత్ రావు గౌడ్, వీరేందర్, ప్రవీణ్ కుమార్, మధుమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. దేశంలోనే అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్

**నందిగామలో..**

**నందిగామ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** మధ్యతరగతి ఆదాయ వర్గాలకు గొప్ప ఊరట కల్పించిన, కేంద్ర బడ్జెట్ దేశంలోనే అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్ అని నందిగామ మండల బిజెపి అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్ గౌడ్ హాజరయ్యారు. పాల్గొన్న వారిలో మాజీ మండల అధ్యక్షులు బి లక్ష్మణ్ గౌడ్, చెన్న య్య, శ్యామల మల్లేష్, మండల బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు హేమంత్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, శ్రీనివాసులు ఉన్నారు.



శంకర్‌పల్లిలో పిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం సన్మానిస్తున్న దృశ్యం



నందిగామలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

## చేగూరులో దర్గా ఉర్స్ ఉత్సవాలు

**నందిగామ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** నందిగామ మండలం చేగూరులో హజ్రత్ సయ్యద్ నిజాం షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలు చేగూరులో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో గంధం తీసే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం, అజ్గర్ ,ఖలీద్,ఉమ్మార్, సర్దార్, సాదిక్ హుస్సేన్, చోటే బాబు, ఖదీర్, పహిల్వాన్, జాఫర్, ఖదీర్, కాజా, యూసుఫ్, భీమయ్య, రాజశేఖర్, ప్రవీణ్, అరవింద్, సామెల్, విజయ్, వంశీ లు పాల్గొన్నారు.

## చేగూరులో శివాలయం వార్షికోత్సవ వేడుకలు



**నందిగామ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** శివ శివ శంకర.. భక్తవ శంకర.. శంభో.. హర హర. నమో : నమో: నందిగామ మండలం చేగూరులో శివాలయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ వేడుకల్లో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుయ్యని వీరేందర్ గౌడ్, ఎం శ్రీనివాస్ గౌడ్, సాలయ్య తదితరులు పూజలు చేశారు. శివయ్య ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని మాజీ ఎంపీపీ శివయ్య ను వేడుకున్నారు.

## కుల గణన సర్వే, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంపై కాంగ్రెస్ నాయకుల హర్షం

**వికారాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** సమగ్ర కుల గణన సర్వే బిల్లు, ఎస్సీ



సీఎం, స్పీకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వర్గీకరణ బిల్లు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదంపై స్థానిక కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ బీసీ నాయకులు, పట్టణ ఎస్సీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత ఎన్నికలకు ముందు కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభ, చేవెళ్లలో నిర్వహించిన ఎస్సీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాట ప్రకారం నేడు అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బిల్లులను ఆమోదించడం జరిగిందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదించడం భారతదేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక కాంగ్రెస్ పార్టీ విజయంగా అభివర్ణించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్, మాజీ జడ్పీటీసీ ముత్తార్ షరీఫ్, నాయకులు రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, మురళి, రెడ్యానాయక్, యాదగిరి, జంగయ్య, వెంకట్ రెడ్డి, సర్ఫరాజ్, పర్షురామ్, నరేంద్ర, రమేష్ నాయక్, కాలీద్, బుచ్చయ్య, రత్నం, నాగరాజు, అంజయ్య, ప్రవీణ్, రహీం, మల్లేశం, పల్లవి, శివానంద్, బంధయ్య, నర్సిములు, జమీల్, శేఖర్, ఉస్మాన్, మహేందర్, విజయ్ కుమార్, ప్రవీణ్, మణి, తదితరులు పాల్గొన్నారు.

## దేశ జనగణనలో కులగణన సర్వే జరపాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

దేశ జనగణనలో కులగణన సర్వే జరపాలని, బిసిలకు చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసిల హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పలువురు నాయకులు పాల్గొని ధర్నా చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా బిసి హక్కుల సాధన సమితి వారు ధర్నా చేశారు. ఈ సందర్భంగ గీతపనివారల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, మేడ్చల్ జిల్లా బిసి హక్కుల సాధన సమితి అధ్యక్షులు సిహెచ్ దశరథలు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిసిలకు చట్టసబల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించటానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారితో పాటు జిల్లా నాయకులు డి.జంగయ్య, నిమ్మల నర్సింహ్మా, నరేంద్రప్రసాద్, రాములు, నాగరాజు, రాజేశ్వరి, కృష్ణ, జె.లక్ష్మి, గిరి, కృష్ణచారి, నాగేశ్చారి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌పోన్లు అప్పగింత.. ఎస్ఐ

**పెద్దేముల్, పిబ్రవరి 5, ప్రభాతవార్త:** గత నాలుగు, ఐదు నెలల క్రితం భాధితులు పోగొట్టుకున్న సెల్‌పోన్లను వారికి పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి అప్పగించారు. పెద్దేముల్ మండలం



మదనంతాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ తౌర్యనాయక్, అడ్కిచెర్ల గ్రామానికి చెందిన కుంటల బందెప్ప, బుద్దారం గ్రామానికి చెందిన సడక్ నర్సిములు వారి మొబైల్‌పోన్లను నాలుగైదు నెలల క్రితం పోగొట్టుకున్నారు. భాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పిర్యాదు దారులకు పోగొట్టుకున్న మొబైల్‌పోన్లను బుదవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బక్కన్న, హెడ్‌కానిస్టేబుల్ రమేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం స్థానిక రిజర్వేషన్లకు ప్రభుత్వం సై..

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**బోగస్ ఓట్ల చెత్త శుద్ధి..బీసీ గణనలో చిత్తశుద్ధి**

**సొంత పార్టీపై తీన్మార్ మల్లన్న మాటలు సరికాదు**



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05 :** గత ప్రభుత్వం సకలజనుల సర్వే పేరిట బోగస్ ఓట్లను పరిగణలోకి తీసుకొని బీసీల శాతాన్ని పెంచింది.. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి బీసీ కులగణనను అంకితభావంతో చేపట్టింది. ఇది జీర్ణించుకోలేక బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి.. వాళ్లకు దమ్ముంటే ప్రస్తుత బీసీ శాతానికి అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఇవ్వాలంటూ రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. షాద్‌నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ రంగాల్లో బీసీలకు తమ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలన్న ఆలోచనతో యువనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కామారెడ్డి వేదికగా కులగణనకు సంకల్పం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దానిని అమలు చేసిందన్నారు. గతంలో కూడా స్వాతంత్ర్య పోరాటంలో స్వరాజ్యం సాధించాక కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ప్రకటించిన రిజర్వేషన్లు అన్ని వర్గాలకు మేలు చేశాయని గుర్తుచేశారు. గతంలో బీఆర్ఎస్ సర్కారు ఇంట్లో కూర్చునొ అడ్డగోలు సర్వేలు చేసిందని, ఈసారి మాత్రం ప్రతి ఒక్కరు ఇంటింటికి తిరిగి చిత్తశుద్ధితో తమ విధులు నిర్వహించారని గుర్తు చేశారు. ఇక తాజాగా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలంటూ అసెంబ్లీలో తీర్మాణం చేసి రాజ్యాంగ సవరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిందన్నారు.

**మల్లన్న మాటలు అర్థ రహితం**

కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎమ్మెల్సీగా తగిన గౌరవాన్ని అందుకున్న తీన్మార్ మల్లన్న కులగణన విషయంలో మాట్లాడిన మాటలు అర్థరహితమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గత ప్రభుత్వం చేసిన దొంగ సర్వే గురించి తెలిసి కూడా అవకాశవాదంతో మాట్లాడడం సరికాదన్నారు. కులగణన విషయంలో ప్రభుత్వం నూటికినూరు శాతం చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్నపై చర్యల విషయంలో అధిష్టానం చూసుకుంటుందని పేర్కొన్నారు. బీసీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, ఓబీసీ సెల్ తాలుకా అధ్యక్షుడు చంద్రశేఖర్, బాలరాజు గౌడ్, అందె మోహన్, రాయికల్ శ్రీనివాస్, నలమోని శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, దేవగిరి నవీనన, సీతారాం, బస్వం, సురేష్, మాధవులు, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి, సిఐటియు నాయకుల నిరసనలు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఏఐటియుసి, సిఐటియు నాయకులు శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు తెలిపి ధర్నా చేశారు. బుధవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏఐటియుసి, సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొని బడ్జెట్‌లో కార్మిక రంగానికి అన్యాయం చేశారని నిరసనలు తెలియజేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి,సిఐటియుల జిల్లా, మండల నాయకులు డి.జంగయ్య, డిజి సాయిలుగౌడ్, ఎం.కిష్టప్ప, నాగేశ్వర్‌చారి, సిహెచ్ దశరథ, ఎన్.నర్సింహ్మా, నరేంద్రప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలు కల్పించండి

**షాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** సర్దార్ నగర్ మార్కెట్ యార్డులో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ డైరెక్టర్ ఆఫ్ వ్యవసాయ మార్కెటింగ్ అధికారిణి లక్ష్మీబాయిని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ వ్యవసాయ మార్కెటింగ్ అధికారిణి లక్ష్మీబాయికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలు పూలమాలలతో సత్కరించి మాట్లాడారు. మార్కెట్ యార్డులో రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించాలని అందుకోసం పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరగా ఆమెస్తా అనుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కులగణనలో బీసీలకు అన్యాయం

**బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ యాదవ్**

**షాబాద్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సర్వేలో బీసీల జనాభాను తగ్గించి చూపడం, బీసీల ప్రయోజనాలు దెబ్బతీయటమేనని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ యాదవ్ విమర్శించారు. బుధవారం ఆయన షాబాద్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. 2014 నుంచి 2024 వరకు బీసీల జనాభా సుమారు 21 లక్షలు తగ్గించి, మిగతా వర్గాలను పెంచి చూపెట్టడం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై ఎంత కుట్ర చేసింది అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన పూర్తిగా బీసీలకు అన్యాయం చేసేదిగా ఉందన్నారు. ఈ కులగణ పూర్తిగా తప్పులు తడకగా ఉందని దీనిని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు అబ్బాస్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, మల్లేష్, మచ్చేందర్, ఆనంద్, శ్రీకాంత్, పత్తి శేఖర్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

**కేశంపేట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** వాటర్ ట్యాంకర్ ను నుండి ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కేశంపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామ సమీపంలో ని కోమటి చెరువు అలుగు దగ్గర రోడ్డుపై ఎలాంటి సూచిక బోర్డులు లేకుండా గిళీ 07బీట్ర1622 నంబరు గల వాటర్ యాంకర్ రోడ్డుపై నిలబడంతో కంకి రాళ్ల తాండాకు చెందిన వాడ్కవత్ రాజు 38 ట్రాక్టర్ ను డికొని అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ నరహరి తెలిపారు.

## ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయాలి

**-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు**

**ఈనెల 10న రైతు నిరసన దీక్ష ... మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



**కొడంగల్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త**

కాంగ్రేస్ పార్టీ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు.గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకుండా ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు.గత నెల 26న కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి నాలుగు పథకాలను ప్రారంబించారని గుర్తు చేశారు. బీసీ కులగణన సక్రమంగా జరుగలేదన్నారు. రైతులకు,ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని నిలదీయడానికి ఈనెల 10న సోమవారం నియోజకవర్గంలోని కోస్గీలో రైతు నిరసన దీక్ష చేస్తున్నట్లు తెలిపారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ నిరసన దీక్షకు హజుకానున్నట్లు చెప్పారు. ప్రజలు,రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి నిరసన దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ నాయకులు గెలుపే లక్ష్యంగా సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని ద్వజమెత్తారు.ప్రస్తుతం కాంగ్రేస్ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మధుసుదన్‌రెడ్డి, మధుసుదన్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి,కోట్ల మహిపాల్,క్రిష్ణ, రమేష్‌బాబు, భీములు, మహేందర్‌రెడ్డి ,కోట్ల యాదగిరి,నవాజ్,ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

